ఈనాడు
అమరావతి
కృష్ణా
శుక్రవారం ఏప్రిల్ 7, 2023 7



పెనమలూరు
• పెనమలూరు • గన్నవరం

# నైపుణ్యాలతోనే ఉపాధి అవకాశాలు



ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన

**గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే:** నైపుణ్యాల పెంపుతోనే ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రముఖ ఇంజినీర్ డా. సీహెచ్. శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ సుంకర రాంబ్రహ్మంతో కలిసి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఉత్తమ వ్యక్తిత్వం అలవర్చుకోవాలని సూచించారు. కళాశాలలో పదేళ్ల నుంచి పనిచేస్తున్న అధ్యాపకులను కళాశాల ఉపాధ్యక్షుడు లంకా అరుణ్‌బాబుతో కలిసి ఛైర్మన్ రాంబ్రహ్మం సత్కరించారు. డా. కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ ప్రసాద్, డైరెక్టర్ రాజశేఖర్, పీడీ సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5



కృష్ణా
జిల్లా వార్తలు
శుక్రవారం 7 ఏప్రిల్ 2023

# ఉషారామాలో ఘనంగా వార్షికోత్సవం

**ఉంగుటూరు, ఏప్రిల్ 6 :** నేర్చుకునే గుణమే వృత్తిలోనూ, జీవితంలోనూ విజయాలకు పునాది అని జేఎన్టీయూ నర్సరావుపేట ప్రిన్సిపాల్ సీహెచ్ శ్రీనివాసరావు అన్నారు. తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల 15వ వార్షికోత్సవం గురువారం సాయంత్రం స్థానిక కళాశాలలో ఘనంగా జరిగాయి. తొలుత కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్ కళాశాల వార్షిక నివేదిక చదివి వినిపించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాసరావు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకున్నంత మాత్రాన ఉద్యోగాలు సాధించలేరని, బాగా మార్కులొచ్చిన వారికంటే నేర్చుకునే గుణం,




అలరించిన విద్యార్థుల నృత్యరూపకం

నైపుణ్యాలు ఎక్కువగా కలిగిన వారినే పెద్ద సంస్థలు ఉద్యోగాలకు ఎంపిక చేసుకుంటాయన్నారు. ఛైర్మన్ సుంకర రామబ్రహ్మం మాట్లాడుతూ విద్యార్థుల ప్రతి

భా, సామర్థ్యాలకు పదునుబెట్టి సంపూర్ణ
గల వృత్తి నిపుణులుగా తీర్చిదిద్దేందుకు కృ
న్నామన్నారు. అనంతరం టాపర్స్‌గా నిలిచి
ర్థినీ, విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్‌తో
యాజమాన్యం సత్కరించారు. అలాగే కళాశా
దేళ్ల నుంచి పనిచేస్తున్న సీనియర్ అధ్యాపక
బ్బందిని వైస్ ప్రెసిడెంట్ లంకా అరుణ్, ఛైర్మన్
కర రామబ్రహ్మం ఘనంగా సత్కరించారు.
తరం విద్యార్థినీ, విద్యార్థుల కోలాటం, సాంస
ప్రదర్శనలు, నృత్యరూపకాలు ఆహూతులను
చాయి. డైరెక్టర్ కె.రాజశేఖరరావు, వైద్యులు
జి.కృష్ణారెడ్డి, డాక్టర్ టి.శ్రీనివాసరావు పాల్గొన్నా

సాక్షి
కృష్ణాజిల్లా



# నేర్చుకోవాలనే సంకల్పమే విజయానికి పునాది

ఉంగుటూరు: నేర్చుకోవాలనే సంకల్పం వృత్తిలోనూ, జీవితంలో విజయాలకు పునాది అని జేఎన్‌టీయూ నర్సరావుపేట ప్రిన్సిపాల్ సీహెచ్ శ్రీనివాసరావు అన్నారు. తేలప్రోలులోని ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల 15వ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ మార్కులు పొందినవారికంటే నేర్చుకునే గుణం ఉన్నవారినే పెద్ద సంస్థలు ఉద్యోగానికి ఎంపిక చేసుకుంటాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం మాట్లాడుతూ విద్యార్థులను సంపూర్ణ వ్యక్తిత్వమున్న వృత్తి నిపుణులుగా తీర్చి దిద్దడానికి తమ కళాశాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్ కళాశాల వార్షిక నివేదిక వివరించారు. టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులను గోల్డ్, సిల్వర్ మెడల్స్‌తో సత్కరించారు. కార్యక్రమంలో మణిపాల్ హాస్పటల్స్ డాక్టర్లు కృష్ణారెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాసరావు